[redacted]

12 JUL 2021 ENADU

## 18 నుంచి విద్యాసంస్థల పునఃప్రారంభం

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా కొవిడ్ కేసుల సంఖ్య తగ్గడంతో ఈ నెల 16 నుంచి తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు తెరవాలని ముఖ్యమంత్రి ఎన్.రంగసామి ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో యానాంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నూరుశాతం టీకాలు వేయించుకున్నది, లేనిది విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్రావుకి పరిశీలించాలని పరిపాలనాధికారి అమన్శర్మ ఆదేశాలు జారీచేశారు. ఈ నెల 15 నాటికి 100 శాతం టీకాలు వేయించి నివేదిక సమర్పించాలని సూచించారు.

## సౌర విద్యుత్తు వినియోగంపై అవగాహన కల్పించాలి

యానాం: గృహ వినియోగదారులు ఒక కిలో వాట్ నుంచి 10 కిలోవాట్ల వరకు సౌరవిద్యుత్తు ఉత్పత్తి పలకల్ని ఇళ్లపై కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటుచేసే పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉత్తర్వులు జారీచేశారు. టీకా ఉత్సవ్ 3.0 పేరిట టీకా కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. దుకాణాలు, వివిధ వ్యాపార సంస్థల్లో పనిచేసేవారు ఇంకా టీకాలు వేయించుకోకుంటే, తగు పరిశీలనచేసి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు.

[redacted]

12 JUL 2021 ANDHRA JYOTHI

## ఎట్టకేలకు మంత్రులకు శాఖల కేటాయింపు



గవర్నర్‌కు నివేదిక ఇస్తున్న సీఎం

యానాం, జూలై 11: పుదుచ్చేరి మంత్రులకు ఎట్టకేలకు శాఖలు కేటాయించారు. ఆదివారం సీఎం ఎన్.రంగసామి రాజ్‌నివాస్‌కు వెళ్లి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసైను సత్కరించారు. అనంతరం మంత్రులశాఖల కేటాయింపునకు సంబంధించిన నివేదికను అందించారు. కాన్ఫిడెన్షియల్, క్యాబినెట్, సహకార శాఖ, రెవెన్యూ ఎక్సైజ్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమం, స్వపరిపాలనాశాఖ, పోర్టు, సైన్స్‌టెక్నాలజీ, టౌన్ కంట్రీ ప్లానింగ్, సమాచార ప్రసారశాఖ, మంత్రులకు కేటాయించని మిగిలిన అన్ని శాఖలు ముఖ్యమంత్రి రంగసామివద్దే ఉన్నాయి. ఎ.నమశ్శివాయంకు హోంశాఖ, విద్యుత్, పారిశ్రామిక, విద్య క్రీడలు, సైనిక్ వెల్ఫేర్, కె.లక్ష్మీనారాయణకు ప్రజాపనులశాఖ, పర్యాటక, విమానాయన, మత్స్య, న్యాయ, సాంకేతిక, స్టేషనరీ ప్రింటింగ్‌శాఖలు, సి.జైకుమార్‌కు వ్యవసాయం, పశుసంవర్ధక, అటవీ, సాంఘిక, వెనుకబడిన తరగతుల, స్త్రీశిశు సంక్షేమశాఖలు కేటాయించారు. చంద్రప్రియాంకాకు రవాణాశాఖ, ఆదిద్రావిడ, గృహనిర్మాణం, కార్మిక, ఉపాధి, కళలు సాంస్కృతిక, ఎకానమిక్స్ స్టాటిటిక్స్‌శాఖలు, ఎ.కె.సాయి జె సార్వణన్‌కుమార్‌కు పౌరసరఫరాలశాఖ, డీఆర్‌డీఏ, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, అర్బన్ బేసిక్ సర్వీసస్,ఫైర్, మైనారిటీ శాఖలను కేటాయించారు.

## సత్తెమ్మతల్లి అమ్మవారి సేవలో యానాం ఎమ్మెల్యే

ముమ్మిడివరం, జూలై 11: సీహెచ్ గున్నేపల్లిలోని సత్తెమ్మతల్లి అమ్మవారిని ఆదివారం యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్ దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే అశోక్‌కు టీడీపీ నాయకుడు, గ్రామసర్పంచ్ గొలకోటి దొరబాబు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

[redacted] SAKSHI

తేదీ: 12 JUL 2021

## సత్తెమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే అశోక్



సత్తెమ్మతల్లిని దర్శిస్తున్న ఎమ్మెల్యే అశోక్

యానాం: సీహెచ్ గున్నేపల్లిలోని సత్తెమ్మ తల్లిని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అదే విధంగా కొత్తలంక బాబాను సైతం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రులకు శాఖల కేటాయింపు

యానాం: పుదుచ్చేరి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి ఆదివారం మంత్రిత్వ శాఖలు కేటాయిస్తూ ప్రధాన కార్యదర్శి అశ్వినీ కుమార్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సీఎం రంగసామికి కోపరేటివ్, రెవెన్యూ, ఎక్సైజ్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఎల్ఏడీ శాఖలు; ఎ.నమశ్శివాయంకు హోమ్, విద్యుత్, పరిశ్రమలు, విద్య, క్రీడలు; కె.లక్ష్మీనారాయణకు పీడబ్ల్యూడీ, టూరిజమ్, ఫిషరీస్; డి.జయకుమార్‌కు వ్యవసాయం, పశుసంవర్ధకశాఖ; చంద్రప్రియాంకకు రవాణా, ఆది ద్రావిడ, హౌసింగ్, కార్మిక, ఉపాధిశాఖలు; జె.శరవణ్‌కుమార్‌కు సివిల్ సప్లైస్, డీఆర్‌డీఏ శాఖలు కేటాయించారు.

[redacted]

12 JUL 2021 ANDHRA PRABHA



## సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న యానాం ఎమ్మెల్యే

ముమ్మిడివరం, ప్రభ న్యూస్ : యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్ ముమ్మిడివరం మండలం సిహెచ్ గున్నేపల్లిలోని శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే అశోక్ ను సర్పంచ్ గొలకోటి దొరబాబు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.